

# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

## నమ్మి చేతిస్తే.. నట్టేటా ముంచుతారు

కాంగ్రెస్ పార్టీపై రైతుల ధ్వజం

గరీబులకు 2వేలు పింఛనిచ్చి ఆదుకునోళ్లకా?

పేదలకు 200 బిచ్చంగా వేసినోళ్లకా?

నీ ఓటు ఎవరికి?

తెలంగాణమా తేల్చుకో

**కాంగ్రెసోళ్ల కాలంల పడ్డ కష్టాలు చాలు.** కరంటు కోసం నడిమ రాతిరి పొలాల పొంటి తిరిగింది చాలు. కరంటు షాకుతో సచ్చిపోయిన తోటి రైతుల ఇంకా గుర్తుకున్నరు. యాది జేసుకుంటే కన్ను గుడ్లల్లో నీళ్లు తిరుగుతున్నయ్. పదేండ్లల్ల అవన్నీ మర్సిపోయేటట్లు జేసిండు కేసీఆరు సారు. అంటే అంత మంచి కరంటు ఇచ్చిండు. ఆయన పుణ్యాన పొలాలకు రికాం లేకుంట కరంటు అస్తున్నది. గీ పదేండ్ల సంది పొలాలు ఎండుడనే ముచ్చటనే లేదు. ఎక్కడ జూసినా పచ్చగున్న పొలాలె కనిపిస్తున్నయ్. మా రైతుల ముఖం జర్రంత మంచిగైంది. పుక్యం ఇస్తున్న కరంటుతో పంటలు మస్తుగ పండి మా బతుకులు దార్లకొచ్చినయ్. ఇంత ముందుకు పోతున్న టైంలనే మళ్ల దిగిండు గా కాంగ్రెసోడు. అధికారంలకు అచ్చేతందుకు నోటికి ఏదొస్తే అదే మాట్లాడుతుండు. ఎద్దు తెల్వదు.. ఎవుసం తెల్వదు వాని ముఖానికి మా పంటలకు మూడు గంటల కరంటు సాలని చెబుతున్నడు. గదేదో 10హస్సర్ల మోటరు వెట్టుకోవాల్నని అంటున్నడు. వాడికేం ఎరుక. ఎరుకలేనోడికి ఎద్దునిస్తే... ఉరికిఉరికి బాయిల వడ్డట.. అట్లున్నది. అందుకే గా కాంగ్రెసోళ్లకు పగ్గాలు ఇచ్చేది లేదు. వాళ్లను గెలిపిచ్చేది లేదు. మాకు రంది లేకుంట జేసిన కేసీఆరు సారే మా బంగారం. మా రైతు బిడ్డ కేసీఆర్‌ను మళ్లా సీఎంను జేస్తం. ఇది మా రైతులందరి మాట. అంటూ తమ మనోగతాన్ని 'నమస్తే తెలంగాణ'తో పంచుకున్నారు పలువురు రైతులు. వారి మాటల్లోనే..



- మూడు గంటల కరెంట్ సరిపోతుందట
- 24 గంటలు వృథా అంటున్న హస్తం నేతలు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు
- అధికారమిస్తే అంధకారమేనని వాపోతున్న రైతులు
- కేసీఆర్ వెంటే నడుస్తామంటున్న కర్షకులు

### మూడు గంటల కరెంటుతో చాలా నష్టం



**కరెంటు మూడు** గంటలు వస్తే రైతులకు చాలా నష్టం జరుగుతుంది. మూడు గంటల్లో ఏ మూల కూడా తడవదు. నిరంతర విద్యుత్ ఉంటేనే రైతు పంట పండించగలడు. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వంలో కరెంటు కష్టాలు లేవు. కరెంటు నిరంతరం ఉండాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉండాలి. గత ప్రభుత్వాలు విడుతల వారీగా కరెంటు సరఫరా చేయడంతో నాకు ఉన్న నాలుగు ఎకరాల్లో రెండు ఎకరాలు మాత్రమే సాగుచేసే వాడిని. కేసీఆర్ సర్కారు వచ్చిన తర్వాత 24గంటలపాటు ఉచిత కరెంటు ఇవ్వడంతో నాలుగు ఎకరాలు సాగు చేస్తున్నాను. విడుతల వారీగా కరెంటు సరఫరా లేకపోవడంతో మోటర్లు కాలిపోవడం, స్టాటర్లు పాడైపోవడం వంటి బాధలు లేవు.

**- యశ్వంత్ రెడ్డి, తున్కిపల్లి, మహ్మద్‌నగర్**

### వ్యవసాయానికి నిరంతర విద్యుత్ ఉండాల్సిందే..



**రైతులు బాగుండాలంటే** నిరంతరం విద్యుత్ ఉండాలి. దేశానికి అన్నం పెట్టే రైతులకు కాంగ్రెసోళ్లు సున్నం పెట్టాలని చూస్తున్నారు. కాంగ్రెసోళ్ల పాలనలో విడుతల వారీగా ఉదయం రెండు గంటలు, రాత్రి మూడు గంటలు కరెంటు ఇవ్వడంతో పారిన గుంటే మళ్లీ పారేది. ఓవర్ లోడ్ సమస్యతో మోటర్లు కాలిపోతుండె. ఇట్ల ఎన్నో కష్టాలను అనుభవించాం. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంటు ఇస్తామంటున్నారు. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని చెబుతున్నారు. ఈ రెండూ రైతులతో సాధ్యం కాని పని. రైతుకు భరోసా ఇస్తూ 24గంటల కరెంటు ఇస్తున్న కేసీఆర్ ఉంటేనే మేమంతా బాగుంటాం.

**- ఇఫ్తేకర్, మహ్మద్‌నగర్**

### కాంగ్రెసోళ్లతో అక్కర్లేదు..



**కాంగ్రెస్ నాయకులు** మాలాంటి రైతుల బతుకులను ఆగం చేస్తున్నారు. మూడు గంటల కరెంట్, 10హెచ్‌పీ మోటర్లతో వ్యవసాయం కష్టమే. బోర్లలో ఉన్న బురద మొత్తం బయటపడుతుంది. దీంతో మోటర్లు కాలిపోతాయి. కేవలం అధికారం కోసమే కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని రైతులందరికీ తెలుసే. ఇప్పుడు కేసీఆర్ ఇస్తున్న 24గంటల కరెంటుతో పంటలు బాగా పండుతున్నాయి. పండించిన గింజలను కొనుగోలు కేంద్రంలోనే అమ్ముతున్నాం. వారం రోజుల్లో డబ్బులు బ్యాంక్ అకౌంట్‌లో పడుతున్నాయి. ఇంత మంచి సౌలత్ ఉండగా కాంగ్రెసోళ్లతో అక్కరలేదు. వాళ్లున్నప్పుడు పడ్డ కరెంటు కష్టాలు చాలు. మళ్లీ కేసీఆర్ సారే ముఖ్యమంత్రి కావాలి.

**- అశోక్, తుప్‌దాల్, పెద్దకొడప్‌గల్**

### రైతుల పాలిట దేవుడు కేసీఆర్..



**రైతులకు** 24గంటల కరెంటు ఉంటేనే బాగుంటుంది. మా బోర్లలో నీళ్లు తక్కువగా ఉండడంతో రాత్రీపగలు నడిపిస్తేనే ఎకరం పొలానికి నీరందుతుంది. కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి మూడు గంటల్లో ఎకరం పొలం పారుతుంది అనడం తప్పు. వ్యవసాయ కుటుంబం నుంచి వస్తే తెలుస్తుండె. రైతులకు ఎంత విద్యుత్ అవసరం ఉంటదనేది. మాకు కేసీఆర్ పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవు. 24గంటల కరెంటుతో మేము సంతోషంగా ఉన్నాం.

**- ప్రకాశ్ పాటిల్, లింబూర్**

### కాంగ్రెస్ వస్తే కష్టాలే ఎదురవుతాయి..



**కాంగ్రెసోళ్లు** మూడు గంటల కరెంటు సరిపోతుందని అంటున్నరు. గతంలో వీళ్లు ఏలినప్పుడు వ్యవసాయం దండుగ అనిపించేది. తెలంగాణ వచ్చినంక వానలు పడకపోయినా, బోర్లతోని నీళ్లు పారించుకుంటున్నాం. 24గంటల మంచి కరెంటు ఉండవట్టి అది సాధ్యమైంది. రంది లేకుండా పంటలు పండిస్తున్నాం. ఇప్పుడిప్పుడే ఎవుసం మంచిగైంది. మళ్లా కాంగ్రెసోళ్లు వస్తే రైతులకు కష్టాలే ఎదురవుతాయి. రైతులకు అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్‌తోనే ఉంటాం. ఆయన ఉంటేనే రైతులకు మేలు జరుగుతది.

**- అశోక్, రైతు, కుర్తి, పిట్లం**

### గుంట కూడా బీడు ఉండడం లేదు



**ముఖ్యమంత్రి** కేసీఆర్ నేతృత్వంలో రైతులకు అందిస్తున్న 24గంటల కరెంటుతో గుంట భూమికూడా బీడు ఉండడం లేదు. నాకు పది ఎకరాల భూమి ఉన్నది. గతంలో కరెంటు సరఫరా లేక కొంత భూమిని బీడుగా ఉంచేవాడిని. ఇప్పుడా పరిస్థితి లేదు. మళ్లీ కాంగ్రెస్ వస్తే కరెంటు బాధలు తప్పవు. గతంలో రాత్రిపూట బోర్ల కాడికి పోవుడు, మోటర్లు కాలిపోవుడు.. మెకానిక్‌ల దగ్గరికి తీసుకెళ్లడంతో సగం పంట కూడా చేతికి అందేది కాదు. ఇప్పుడు అలా లేదు. పుష్కలంగా కరెంటు, నీరు..ఇవన్నీ కావాలంటే సీఎంగా కేసీఆర్ సారు ఉండాల్సిందే.

**- మనీష్ రెడ్డి, బుర్గుల్, మహ్మద్‌నగర్**

### బీఆర్ఎస్ ఉంటే.. పంటలకు ధోకా లేదు



సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో 24గంటల కరెంటుతో మా పంటలకు ఎలాంటి ధోకా లేదు. నేను 4ఎకరాల పొద్దు తిరుగుడు పంట సాగు చేస్తున్నా. నాణ్యమైన విద్యుత్ సరఫరా కావడంతో మోటర్లు మంచిగా నడుస్తున్నాయి. కాంగ్రెసోళ్ల పాలనలో 6గంటల కరెంటుతో పంటలకు సరిగ్గా నీరందక రూ.3లక్షల నుంచి రూ.4లక్షల వరకు నష్టపోయాను. మోటర్లు కాలిపోయి ఎంతో ఇబ్బంది పడ్డాం. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ నాయకులు మూడు గంటల కరెంటు అంటున్నారు. 10హెచ్‌పీ మోటర్లతో 3 గంటల్లో ఎకరం తడుస్తుందని చెప్పడం సరికాదు. 10హెచ్‌పీ మోటర్లు కొనాలంటే భారంగా మారుతుంది. కరెంటు సరిగ్గా రాకపోతే ట్రాన్స్‌ఫార్మర్లు కూడా పేలే అవకాశం ఉంటుంది.

**- సాయిలు గొండ, లింబూర్**

### మూడు గంటల కరెంటు ఎట్ల సరిపోతది..



**కాంగ్రెస్** నాయకులు వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని చెప్పడం వారి మూర్ఖత్వం. నాకున్న నాలుగు ఎకరాల్లో ప్రస్తుతం రెండు పంటలు సాగు చేస్తున్నా. ఎకరానికి నీళ్లు పెట్టాలంటే మా బోరుకు 12 గంటలు పడుతుంది. మరి మూడు గంటల కరెంటు ఇస్తే మళ్లీ పాత రోజులు వస్తాయి. మాతోని వ్యవసాయం చేయడం కాదు. కర్మ కాలి కాంగ్రెస్ వస్తే మళ్లీ వలస పోవాల్సిందే. మా పక్కన ఉన్న రాష్ట్రాల్లో 8గంటల కరెంటే ఉంటుంది. అది కుడా వాళ్లు మోటర్ హెచ్‌పీల వారీగా బిల్లులు చెల్లిస్తారు. కాంగ్రెసోళ్ల మాటలు వింటే వలస పోవాల్సిందే.

**- రామాగౌడ్, మహ్మద్‌నగర్**

### కాంగ్రెస్ వస్తే.. ఎవుసం గయాబ్..



**పదేండ్ల నుంచి** వ్యవసాయానికి కరెంటు సమస్య లేకపోవడంతో రైతులంతా సంతోషంగా పంటలు పండిస్తున్నాం. అప్పట్ల కాంగ్రెసోళ్లు ఉన్నప్పుడు ఎవుసానికి పొద్దాంత 3గంటలు, తెల్లందాక 4 గంటలు ఇస్తుండె. పొద్దున పారిన దొయ్యనే రాత్రి కూడా పారుతుండె. పంటలను కాపాడడానికి తెల్లందాక బోర్ల దగ్గరనే పండుకునే వాళ్లం. కరెంటు నాట్లు వేసే టైంలనే అందరూ మోటర్లు చాలు చేస్తే ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయేది. తెలంగాణ వచ్చినంక ఈ సమస్యలేమీ లేవు. కేసీఆర్ 24గంటలపాటు మంచి కరెంటు ఇస్తున్నడు. పంటలు బాగా పండుతున్నాయ్. ఇప్పుడు మళ్లీ కాంగ్రెసోళ్లు వచ్చి మూడు గంటల కరెంటు, 10హెచ్‌పీ మోటర్లంటూ కొత్త కథ చెబుతున్నారు. కరెంటు తీసినా, కరెంటు గురించి తప్పుగా మాట్లాడినా కాంగ్రెసోళ్లను తరిమేస్తాం. ఈ ఎన్నికల్లో వాళ్లను గెల్వనిచ్చేది లేదు. అధికారంలోకి రానిచ్చేది లేదు. సీఎం కేసీఆరే మాకు మళ్లా సీఎం అయితాడు.

**- శంకర్, రైతు, రాంపూర్**

### ఇప్పుడే బాగుపడ్డాం.. ఆనందంగా ఉంటున్నాం



**కేసీఆర్ పాలనలో** ఉన్న సౌలత్‌లతో రైతులందరం ఇప్పుడిప్పుడే బాగుపడుతున్నాం. నేను 10ఎకరాల్లో వరి పండిస్తా. నాకు 5హెచ్‌పీ మోటర్లతో నీళ్లు మంచిగా పారుతున్నాయి. 10 హెచ్‌పీల మోటర్లు కొనాలంటే రూ.50వేల ఖర్చవుతుంది. లోడ్ ఎక్కువ అయి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి. కాంగ్రెస్ వస్తే మళ్లీ చీకటి రాజ్యం ఏర్పడుతుంది. రేవంత్ రెడ్డి తెలిసి మాట్లాడుతున్నారా? తెల్వక మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు. 10హెచ్‌పీ మోటర్లు వేస్తే బోర్లలో నీళ్లు ఉంటాయా? రైతులు కాంగ్రెసోళ్ల మాటలు విని మోసపోవద్దు. మనల్ని బాగు చేస్తున్న సీఎం కేసీఆర్‌ను మళ్లీ గెలిపించుకోవాలి.

**- షేక్ బాబాపటేల్, యన్‌భుర**

### నిద్రలేని రాత్రులు గడపాల్సిందే



**తెలంగాణ** వచ్చిన తర్వాత 24గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నారు. రైతులు పగటి పూట పొలానికి నీరు పారించి రాత్రి హాయిగా ఇంటి వద్ద పడుకుంటున్నారు. కాంగ్రెసోళ్ల పాలనలో అర్ధరాత్రి కరెంటు వచ్చేది. బ్యాటరీ తీసుకొని పొలానికి వెళ్లి నీళ్లు పారిచ్చేవాళ్లం. చీకట్లో పురుగు, పుట్ర కరిచే పరిస్థితి ఉంటుండె. ఇప్పుడు కాంగ్రెసోళ్లు వచ్చి మూడు గంటల కరెంటు సరిపోతుందని మళ్లీ పాత మాటనే మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ నిద్రలేని రాత్రులు గడపాల్సిన పరిస్థితి వస్తుంది. అప్పుడు పడ్డ బాధలు చాలవా? మళ్లీ రైతులు బాధపడాలని చూస్తున్నారా కాంగ్రెసోళ్లు. రైతులం ప్రశాంతంగా పంటలు పండించుకుంటే కాంగ్రెస్ నేతలకు ఎందుకు కండ్లమంట. అసలు వీళ్లను అధికారంలోకి తెచ్చేది ఎవరు? మా క్షేమాన్ని కోరే సీఎం కేసీఆర్‌నే మళ్లీ గెలిపించుకుంటాం.

**- శపథంరెడ్డి, రైతు, పిట్లం**

### చీకట్ల కాలం తెస్తరు..



**కాంగ్రెసోళ్లకు** వ్యవసాయం అంటేనే తెల్వదు. ఇంక వాళ్లు కరెంటు సక్కంగ ఎట్ల ఇస్తరని నమ్మాలె. గతంలో ఎన్ని ఇబ్బందులు పడ్డామో అందరికీ ఎరుకనే. రాత్రుళ్లు నిద్రలేని రోజులు గడిపాం. మళ్లీ కాంగ్రెసోళ్లను అధికారంలోకి రానిస్తే అంతే సంగతి. కరెంటు లేక పంటలు పండక సావాల్సిన పరిస్థితి తెస్తరు. కాంగ్రెసోళ్లు అంటేనే చీకట్ల కాలం వస్తది. అందుకే వాళ్లను గెలిపించేది లేదు. కరెంటు కష్టాలు తీర్చి, పంటలు మంచిగ పండేలా చేస్తున్న సీఎం కేసీఆర్‌నే మళ్లీ గెలిపిస్తాం.

**- నారాయణరెడ్డి, రాంపూర్, పిట్లం**

### బోర్ల కాడే పడుకునేవాళ్లం..



**మాకు ఎకరం** పొలం ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఎకరం పొలానికే కరెంటు సరిగ్గా రాకపోతుండె. కరెంటు ఎప్పుడు వస్తదో.. ఎప్పుడు పోతదో తెలియక బోర్లకాడే రాత్రి పడుకునేవాళ్లం. నలుగురు, ఐదుగురు రైతులకు కలిసి ఒకే బోరు ఉండడంతో విడుతల వారీగా అందరికీ సరిపోయేది కాదు. మోటర్లు కాలిపోవడంతో వాటి రిపేర్లకు ఖర్చయ్యేది. దీంతో ఏం మిగిలేది కాదు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. 24గంటల కరెంట్ ఉండడంతో రెండు పంటలు సాగు చేసుకుంటున్నాం. కాంగ్రెస్ మాటలు వింటే మళ్లీ పాత రోజులే వస్తాయి. అందుకే కాంగ్రెస్‌ను అధికారంలోకి రానివ్వొద్దు.

**- రమేశ్ గౌడ్, నర్వ, మహ్మద్‌నగర్**